www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 21 డిసెంబర్ 2025
5
చిత్తూరు



వినియోగదారుల హక్కులపై అవగాహన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వినియోగదారుల హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కన్స్యూమర్ కౌన్సిల్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి రామారావు తెలిపారు. శనివారం పిఈఎస్ పబ్లిక్ స్కూల్‌లో జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా గోడపత్రికను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ వినియోగదారుల పరిరక్షణ చట్టం 2019 చాలా విశిష్టమైనదని నేడు కొన్న వ్యాపారసంస్థలు ఆకర్షణ ఏమైనా ప్రకటనలతో ప్రలోభపరుస్తూ వినియోగదారులకు నష్టపరుస్తున్నారని తెలిపారు. ఆన్లైన్ వ్యాపారంలో కూడా నష్టం జరుగుతుందని నష్టపోకుండా అప్రమత్తంగా ఉండేలా జాతీయ వినియోగదారుల చట్టంలో ఉన్న అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పిఇఎస్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణబాబు మాట్లాడుతూ వస్తువులు సేవాసంస్థల వల్ల నష్టం జరిగినప్పుడు అప్పటికప్పుడే ప్రశ్నించాలన్నారు. జిల్లా వినియోగదారుల సభ్యురాలు హనీషా బాయ్, అధ్యాపకులు అజయ్ కుమార్, రాజేంద్ర విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాల్సిందే..

- కలెక్టరేట్ వద్ద ప్రజాసంఘాలు నిరసన
- డిఆర్‌ఓకి వినతి



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: 2005లో మహాత్మా గాంధీ పేరుతో వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో జీరామ్‌జీ పేరుతో తెచ్చిన నూతన చట్టం వల్ల 20కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని ప్రజాసంఘాల నాయకుడుల నిరసన తెలిపారు. శనివారం కలెక్టరేట్ ఎదుట సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని కోరుతూ డిఆర్‌ఓ మోహన్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్ గుప్తా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబుల్ రాజు మాట్లాడుతూ 2005 ఉపాధి హామీ చట్టం అమలు జరగడం వలన గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనతో పాటు, సామాజిక న్యాయం, ఆర్థిక స్వాతంత్రం, భూస్వామ్య వర్గాలతో బేరమాడే శక్తి పేదలకు కల్పించిందన్నారు. లక్షలాది ఎకరాలల్లో పేదల భూమీ అభివృద్ధి జరిగిందన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో దేశమంతా చిన్న భిన్నమైనా గ్రామీణ ఉపాధి హామీ చట్టం కోట్లాది మందికి ఉపాధి చూపించి అన్నం పెట్టిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించిందన్నారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి ఆ చట్టంలోని కీలకమైన అంశాలు గ్యారెంటీ 90:10ని రద్దుచేసి రాష్ట్రాలకు భారం పడేలా 40శాతం నిధులు ఖర్చు పెట్టాలని, 73, 74 పంచాయతీరాజ్ చట్టానికి విరుద్ధంగా స్థానిక సంస్థలకు అధికారాలు లేకుండా పని హక్కును కాలరాస్తూ జీరామ్ జీ చట్టం చేయడం వలన కోట్లాది మంది పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. 2005 మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని, ఆ చట్టాన్ని మరింత బలోపేతం చేస్తూ కుటుంబానికి రెండు వందల రోజులు పని దినాలు, కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే నూతనంగా తెచ్చిన జీరామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని కోరారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా పార్లమెంట్లో బిల్లును ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు, రాజాప్రతాప్, జయంతి, లక్ష్మయ్య, చిట్టెమ్మ పాల్గొన్నారు.



డిఆర్‌ఓకి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నేడు పల్స్ పోలియో

పోలియో కార్యక్రమం పై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నిండు జీవితానికి రెండు చుక్కలు అంటూ పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ ఆదివారం పోలియో చుక్కలు వేయించాలని శనివారం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి గాంధీ విగ్రహం వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని నగర మేయర్ అముద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాలు లోపల పిల్లలకు అందరికీ పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కోరారు. జిల్లాలో 69 పీహెచ్సీలు, యూపీహెచ్సీలు ద్వారా మొత్తం 221502 మంది 0- 5 సంవత్సరంలోపల పిల్లలకు, 142 రూట్ల ద్వారా 212 వాహనాలు ఉపయోగించి, 1415 పోలియో బూత్‌ల ద్వారా, 5800 మంది సిబ్బందితో, 294600 పోలియో వ్యాక్సిన్ వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సిడిపివోలు, ఎంఈవోలు, వైద్యాధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈ కార్యక్రామాన్ని అందరూ అధికారులు పకడ్బందీగా నిర్వహించి పోలియో లేని సమాజాన్ని నిర్మిద్దామన్నారు. చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ రెడ్డి , డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ డిటి సుధారాణి , డాక్టర్ వెంకట ప్రసాద్, డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ లోకేష్, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ గిరి, డాక్టర్ అనూష ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

రొంపిచర్ల : రొంపిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం 21వ తేదీ కార్యక్రమం జరుగుతుందని అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు తెలియజేశారు. మండలంలో రెండు రూట్స్‌లో వ్యాక్సిన్ అందజేయటం జరుగుతుందని, ఆదివారం ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలియో కేంద్రాలలో వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని, ఏదైనా కారణాల వల్ల మిస్ అయిన పిల్లల కోసం 22, 23 తేదీల ఇంటింటి వద్దే చుక్కలు వేయటం జరుగుతుందని చెప్పారు. సిహెచ్ఓ అమ్మాణ్ణి, మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, ఎంఎల్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.



చిత్తూరు ర్యాలీని ప్రారంభిస్తున్న మేయర్, డిఎం అండ్ హెచ్ఓ

రెవెన్యూ ఉద్యోగస్తులకు క్రీడాపోటీలు

ఉల్లాసంగా క్రీడలలో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు
బరిలోకి దిగిన 400 మంది క్రీడాకారులు



క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రకృతి వైపరీత్యాల సమయంలో ముందు నిలిచే రెవెన్యూ ఉద్యోగులకు పనిఒత్తిడి నుండి ఉపశమనం కలిగించడానికి సాంస్కృతిక క్రీడా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం చిత్తూరు పట్టణంలోని డిఎస్ఏ క్రీడా మైదానంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న రెవెన్యూ ఉద్యోగుల సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు, పూతలపట్టు ఎంఎల్ఏలు గురజాల జగన్ మోహన్, కే.మురళీ మోహన్ లాంఛనంగా ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో నెలరోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో విధులు రీత్యా పని ఒత్తిడికి గురిఅవుతున్న రెవెన్యూ ఉద్యోగులకు కొంత ఉపశమనం కలిగించడంతో పాటు ఆరోగ్యం మెరుగు పరచడానికి, నాయకత్వ లక్షణాల పెంపుకు జిల్లాలో రెండు రోజుల సాంస్కృతిక క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 30 ఇండోర్, ఔట్ డోర్ గేమ్స్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో చిత్తూరు, నగరి, పలమనేరు, కుప్పం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఆర్‌డీవోల నేతృత్వంలో క్రీడాకారుల బృందాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. క్రీడలలో పాల్గొనడానికి సుమారు నెల రోజుల నుండి రెవెన్యూ ఉద్యోగులు తర్ఫీదు పొందుతున్నారని, రెండవ రోజు చిత్తూరు పట్టణంలోని నాగయ్య కళాక్షేత్రంలో రెవెన్యూ ఉద్యోగులకు సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు విజేతలకు బహుమతుల ప్రధానం జరుగుతుందన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజాసేవలో ముందుండే రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం ఆరోగ్యం కాపాడడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లాస్థాయి రెవెన్యూ ఉద్యోగుల సాంస్కృతిక క్రీడాకార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇదే తరహాలో మిగిలిన శాఖల ఉద్యోగులకు కూడా కార్యక్రమాలు ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతినిత్యం పనిఒత్తిడిలో ఉండే రెవెన్యూ ఉద్యోగస్తులకు ఆట విడుపుగా క్రీడా పోటీలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. చిత్తూరు ఎంఎల్ఏ మాట్లాడుతూ నిరంతరం పని ఒత్తిడి కారణంగా నిస్పృహకు లోనవుతున్న రెవెన్యూ సిబ్బందికి ఉపశమనం కలిగించేలా ఆహ్లాదకర వాతావరణంలో ఆరోగ్యకరంగా ఉండడానికి జిల్లా యంత్రాంగం క్రీడలు నిర్వహించడం శుభ పరిణామమని అన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి క్రీడలు, మరో ఆరు నెలలకు ఒకసారి విహారయాత్రకు తీసుకువెళ్ళే ఏర్పాట్లు చేస్తామన్నారు. రెవెన్యూ ఉద్యోగులు ఒత్తిడి లేకుండా పని చేస్తే ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. పూతలపట్టు ఎంఎల్ఏ మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు ప్రజాసమస్యల పరిష్కారంలో రెవెన్యూ సిబ్బంది పాత్ర ఉంటుందని, ఈ కారణంగా ఉద్యోగుల ఒత్తిడి తగ్గించి మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం పెంపొందించే దిశగా ఒక చక్కని వేదిక ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు. చిత్తూరు నగరపాలక సంస్థ మేయర్ అముద, చూడా ఛైర్మన్ కటారి హేమలత, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పడాల్, డిఆర్‌ఓ మోహన్ కుమార్, చిత్తూరు, పలమనేరు ఆర్‌డిఓ ు శ్రీనివాసులు, గంగా భవానీ, తదితరులు పాల్గొన్నారు.


కానరాని స్వచ్ఛ ఆంధ్ర

- రసూల్ నగర్‌లో కంపు.. కంపు...
- రోడ్డుపై పారుతున్న మురుగు నీరు
- మూడు నెలలుగా పట్టించుకోని పంచాయతీ అధికారులు

ప్రజాశక్తి- యాదమరి: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం గ్రామపంచాయతీలు మాత్రం అమలు కావడం లేదు. మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ పరిధిలోని పారిశుద్ధ్య నిర్వహణలో పర్యవేక్షణ చేపట్టకపోవడంతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం స్వచ్ఛ సంకల్పం లక్ష్యానికి దూరంగా ఉంది. ప్రతినెలా మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతి పంచాయతీలో పరిస్థితి కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది. క్షేత్రస్థాయిలో గ్రామ పంచాయతీల పరిధిలోని పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలు పూర్తిస్థాయిలో చేపట్టడం లేదు. జిల్లా కలెక్టర్ ప్రతినెలా మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత సామాజిక పరిశుభ్రత దీమ్ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. అయితే యాదమరి మండల పరిధిలోని 12 కమ్మపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రసూల్ నగర్ ముస్లిం వాడలో గత ఒకటి కాదు రెండు కాదు మూడు నెలలుగా మురుగునీరు సిమెంట్ రోడ్లపై పారుతున్న గ్రామపంచాయతీ అధికారులు గానీ పంచాయతీ సర్పంచ్ గాని పట్టించుకోలేదు. ప్రతిరోజు సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి అదే మురుగునీటిని దాటుకుంటూ వెళు న్నారు. అయినా రోడ్డుపై ఉన్న మురుగునీరు దారి మళ్లించలేదు. ముస్లింవాడ గ్రామవీధుల్లో డ్రైనేజీ కాలువల్లో పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఇండ్ల వద్ద మురుగునీరు నిల్వచేరి దుర్వాసన వస్తోందని, దోమలు వృద్ధి చెంది రోగాల భారినపడుతున్నామని వాపోతున్నారు. గత మూడు నెలలుగా ఈ మురుగునీరు రోడ్ల మీదనే ప్రవహిస్తోందని ఇకనైనా పట్టించుకుని కాలువలు నిర్మించి సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు. మాదిరెడ్డిపల్లి, దలవాయిపల్లి గ్రామాలకు వెళ్లే ప్రజలు ఈ దారి గుండా వెళ్లాలంటే ముక్కు మూసుకొని వెళుతున్నారు. చుట్టుపక్కల జీవనం సాగిస్తున్న వారి పరిస్థితి మరీ దారుణం.ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని గ్రామప్రజలు కోరుతున్నారు.



రోడ్డుపై నిల్వ చేరిన మురుగు, తాగునీటి కొళాయి వద్ద అధ్వానంగా పారిశుధ్యం



ఇళ్ల మధ్య మురుగు

గ్రామంలో ఒకరికి డెంగీ జ్వరం

రసూల్‌నగర్ గ్రామంలో 15 రోజుల క్రితం మస్తాన్ అనే వ్యక్తికి డెంగీ జ్వరం లక్షణాలు ఉండడంతో ఆసుపత్రికి వెళ్లి వైద్యపరీక్షలు నిర్వహించగా అతనికి డెంగీ ఉందని నిర్ధారణ అయ్యింది. దీంతో వైద్యులు సదరు వ్యక్తి వైద్యం అందించారు. గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా ఉండటంతో మరి కొంత మందికి విషజ్వరాలు రాకుండా పంచాయతీ అధికారులు, వైద్యసిబ్బంది చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మూడు నెలలుగా పట్టించుకోలేదు..

స్థానిక గృహిణి, రసూల్ నగర్

గత మూడు నెలలుగా పారిశుధ్య కార్యక్రమాలు చేసిందే లేదు. మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తున్నా పట్టించుకోవడం లేదు. పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకపోయింది. గ్రామంలో ఎక్కడిక్కడ మురుగు నిల్వ చేరడంతో చాలా మంది జ్వరాల భారిన పడుతున్నారు. చిన్నపిల్లలు వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా మురుగు రోడ్లపైకి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.

స్వచ్ఛ చిత్తూరుకు కలిసికట్టుగా కృషి చేద్దాం..



స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గురజాల

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్వచ్ఛ చిత్తూరు కోసం నగరపాలక సంస్థతో సమన్వయం చేసుకొని కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో 'పర్యావరణ రంగంలో ఉపాధి అవకాశాలు' అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా నగరంలో ఇనుం, చెత్త కాగితాలు, ప్లాస్టిక్, ఈ- వేస్ట్ వంటి వ్యర్థాలను సేకరించే వ్యక్తులతో మాట్లాడారు. వారి రోజువారి జీవన విధానం, వ్యర్థాల సేకరణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యర్థాల సేకరణను పర్యావరణ హితంగా చేపడుతూ వ్యాపారులుగా మారాలన్నారు. రోజువారి వ్యర్థాల సేకరణలో భాగంగా నగరపాలక సంస్థ, ఎన్జీవో, డ్వాక్రా సంఘాలతో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని ఇందుకోసం నగరపాలక సంస్థ, ప్రభుత్వం సహాయం చేస్తుందన్నారు. నగర కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ నగరంలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను వివిధ కేటగిరీల వారీగా సేకరించి పర్యావరణహితంగా రీసైక్లింగ్ చేయడం ద్వారా ఉపాధి పొందడంతో పాటు, పర్యావరణాన్ని పరిరక్షించవచ్చన్నారు. వివిధ రకాల వ్యర్థాలను సేకరించే వారంతా ఒక బృందంగా ఏర్పడి సమన్వయంతో పని చేయాలన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు కొబ్బరినూనె, సబ్బులను ఎమ్మెల్యే, మేయర్ ఎస్.అముద పంపిణీ చేశారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణకు సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి, సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత నైతిక బాధ్యత: కలెక్టర్



ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లాస్థాయి రెవెన్యూ క్రీడలు పట్టణంలోని మెసానికల్ గ్రౌండ్‌లో క్రీడలు ప్రారంభించిన అనంతరం సబికులచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛత ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలన్నారు. పరిసరాలు పరిశుభ్రత, స్వచ్ఛత గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకే ప్రతినెలా 3వ శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి హాని ఏర్పుడుతోందని, అలాగే మితిమీరిన ఎరువుల వినియోగం వల్ల ఆహార పదార్థాలు కలుషితం అయిపోయి వివిధ రకాల వ్యాధులు వస్తున్నాయని చెప్పారు.

ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి


ప్రతి విద్యార్థి నైపుణ్యాలపై అవగాహన కలిగి ఉండాలి: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

ప్రతివిద్యార్థి నైపుణ్యాలపై అవగాహన కలిగి ఉండాలని, ఆంగ్ల భాషపై పట్టుసాధించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే భవనంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కెరిర్ ఎక్స్పోను జ్యోతి ప్రజ్వలన చేసి ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాజేంద్ర ప్రసాద్, సర్వశిక్ష అభియాన్ పీడీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. సుమారు 20 స్టాల్స్, క్యారియర్ మోడల్ కాంపిటీషన్ 107 టీములు, ఒకేషనల్ టీములు 88, డ్రాయింగ్ పోటీలలో 96 టీములు పాల్గొన్నాయి. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి కృషి చేయాలని, గణితం, ఇంగ్లీష్ వంటి సబ్జెక్టుల పైన మంచి పట్టు సాధించాలని అన్నారు. ఉన్నత ఉద్యోగాలు ఏ విధంగా వస్తాయో మీరు తెలుసుకుని వేదిక ఇది నిదర్శమని అన్నారు. ఈ ఎగ్జిబిషన్లో హైస్కూల్ విద్యార్థులు ప్రతి సబ్జెక్టుపైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఆసక్తి కలిగిన రంగంలో విద్యార్థులను తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టుతున్నదని పేర్కొన్నారు. ఆంగ్ల దినపత్రిక ప్రతిరోజు 20 నిమిషాలు చదవాలని, యూట్యూబ్లో, విజ్ఞానానికి సంబంధించిన ఎన్నో విషయాలు ఉన్నాయని వాటి తెలుసుకోవాలని అభివృద్ధి చెందాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ ద్వారా అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలో యూనివర్సిటీలలో పలు కోర్సులు ప్రవేశపెట్టి విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నదని తెలిపారు. 21వ శతాబ్దంలో విద్యార్థులు పోటీపడే విధంగా ఉండాలని నెట్వర్క్ నైపుణ్యాలను అభ్యసించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.



వినాయకుని సేవలో హైకోర్టు జడ్జి



ప్రజాశక్తి- ఐరాల: శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, చిత్తూరు జిల్లా పోర్ట్‌పోలియో న్యాయమూర్తి జస్టిస్ జయ సూర్య శనివారం స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే జిల్లా ఎస్పీ తుషార్ డూడి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం ఈవో పెంచల కిషోర్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి గురునాథ్, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరింటెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, సీఐ శ్రీధర్ నాయుడు, కాణిపాకం ఎస్ఐ నరసింహులు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

లాటరీ పై లాఠీ

ప్రజాదృష్టి



పోలీసులు అరెస్టు చేసిన నిందితులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా ఎస్పీగా తుషార్ డూడి బాధ్యతలు స్వీకరించిన తరువాత పోలీసు శాఖ వ్యవహార తీరులో మార్పులు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా డ్రగ్స్‌కు బానిసలుగా మారుతూ తమ జీవితాలను బుగ్గి చేసుకుంటున్న యువతలో మార్పు తీసుకొచ్చేందుకు విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, ఉన్నత పాఠశాలల్లో గత రెండు నెలలుగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మత్తు పదార్థల వల్ల భవిష్యత్తును నాశనం చేసుకోవదంటూ వీడియోలు చిత్రాలను ప్రదర్శించారు.

మరోవైపు నిషేధిత గుట్కా, పాన్‌ఫరాక్, ఖైనీ, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు యువత, విద్యార్థులు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దంటూ అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలో మత్తుపదార్థల విక్రయించే వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. జిల్లా సహరిహద్దులైన తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండీ జిల్లాకు నిషేధిత మత్తు పదార్థలను తరలించకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా ఎస్పీగా తుషార్‌డూడి గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయించే ముఠాలను అరెస్టు చేసి 17మందిని అదుపులోకి తీసుకున్నారు. ఐదు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పాఠశాలల వద్ద కూల్‌లిప్ వంటి గుట్కా విక్రయాలను అరికట్టారు.

అంతేకాకుండా గుట్టుచప్పుడు కాకుండా సాగిపోతున్న లాటరీ విక్రయాలపై పోలీసులు లాఠీ ఝులిపిస్తున్నారు. గత పదిరోజుల వ్యవధిలో 8 మంది లాటరీ విక్రయదారులను అరెస్టు చేసి అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.2లక్షలకు పైగా నగదు లాటరీ టికెట్లను స్వాదీనం చేసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా లాటరీ అమ్మకాలపై జిల్లా పోలీస్‌శాఖ దాడులను విస్తృతం చేసింది. ఎంతో కాలంగా జిల్లాలో రాజకీయనేతల అండదండలతో సాగుపోతున్న ప్రభుత్వం నిషేధించిన ఆన్‌లైన్ లాటరీ విక్రయాలపై పోలీస్‌శాఖ కట్టుదిట్టమైన నిఘాను ఏర్పాటు చేసింది. అధిక సంపాదన పేరిట లాటరీ మోజులో పడి కష్టపడి సంపాదించిన డబ్బులను పొగొట్టుకోవద్దంటూ ప్రజలకు పోలీస్‌శాఖ సూచిస్తోంది.

జిల్లా పోలీసు శాఖ ఆన్‌లైన్ లాటరీ, మత్తు పదార్థలను అరికట్టేందుకు చేస్తున్న దాడులను జిల్లా ప్రజానీకం హర్షిస్తున్నారు. అలాగా ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. హెల్మెట్ ధరించడంతో పాటు పాఠశాల బస్సులు, ఇతర వాహనాల ఫిట్‌నెస్‌లు తనిఖీ చేస్తున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడుతున్న వారికి రూ.10వేలు జరినామానా విధిస్తున్నారు. శాంతిభద్రతలో పాటు అసాంఘిక కార్యక్రమాలు, లాటరీ విక్రయాలు, మత్తు పదార్థాల విక్రయాలపై జిల్లా పోలీస్‌శాఖ చేస్తున్న కృషిని అభినందిస్తూ చట్టవ్యతిరేక కార్యక్రమాలపై పాత్రదారులతో పాటు వీటి వెనుకున్న సూత్రధారులను వెలుగులోకి తీసుకొచ్చి అరికట్టాలని జిల్లా ప్రజానీకం కోరుతున్నారు.

బాల కార్మికులను పనిలో తీసుకుంటే కఠిన చర్య


- అసిస్టెంట్ లేబర్ అధికారి ఆనందబాబు

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: బాల కార్మికులను పనిలోకి తీసుకుంటే చట్ట పరమైన కఠిన చర్యలు తీసు కుంటా మని అసి స్టెంట్ లేబర్ అధికారి ఆనంద బాబు అన్నా రు. మండల కేంద్రంలో పలు దుకాణాల్లో శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు లోపు ఉన్న పిల్లలను పనుల్లో పెట్టుకోకూడదని వారు బడిలోనే ఉండి చదువుకోవాలని 18 ఏళ్ల నిండిన వారిని పనిలోకి తీసుకోవాలని చట్టాన్ని ఉల్లంఘించి పనిలోకి తీసుకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమేష్ బాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్ పావేద బేగం, పోలీస్ వెంకటేశులు, అంగన్‌వాడీ కార్యకర్త శశికళ, ఎన్జీవోస్ మురళి, రాజేంద్ర, హర్ష పాల్గొన్నారు.



బాల కార్మిక చట్టంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రింటర్ వితరణ



ప్రింటర్‌ను వితరణ చేస్తున్న దాత

ప్రజాశక్తి -విజయపురం: మండలం శ్రీహరిపురం ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు మాజీ ఎంపిటిసి శ్రీపతి దశరథ రాజు (ప్రింటర్), జిరాక్స్ మిషన్‌ను ప్రధానోపాధ్యాయులు వెంకటరాజుకు శనివారం అందించారు. ఈ సందర్భంగా వెంకటరాజు మాట్లాడుతూ విద్యార్థులకు అవసర మైన కృత్యాలు చేయడానికి కృత్యపత్రాలు ప్రింటింగ్ తీయడానికి ప్రింటర్ చాలా ఉపయోగకరంగా ఉంటుందని దీన్ని సద్వి నియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. దాత దశరథరాజు మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని కోరారు. పాఠశాల కమిటీ సభ్యులు దాతను సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురలక్ష్మి, సురేష్, సుబ్రమణ్యం, గ్రామస్థులు సురేష్, నరేష్, మురళి, తులసికృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలి

రైతు సాధికార సంస్థ జిల్లా అధికారి నరేంద్ర

ప్రజాశక్తి -బంగారు పాళ్యం: ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలని రైతు సాధికార సంస్థ జిల్లా అధికారి నరేంద్ర అన్నా రు. మండలంలోని వెలుగు కార్యా లయం లో బిఆర్‌యు, సంఘ మిత్రలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేల సాంద్రత రసాయన ఎరువుల ద్వారా కలుషితమవుతుందని దీనివల్ల పంటలు అధిక దిగుబడి సాధ్యం కాదన్నారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలని సూచించారు. పొలం గట్లలో లభించే వేప, బాగి ఆకులతో, పేడతో వ్యవసాయం సాగిస్తే ఆరోగ్యవంతమైన పంట, దిగు బడులు సాధ్యమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడీ కార్యాలయ వ్యవసాయ శాఖ అధికారి భారతి ఆర్‌వైఎస్ఎస్, వెలుగు, పశు సంవర్ధక శాఖ, సచివాలయ వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధికారి

హెల్మెట్ వాడకంతో రక్షణ: సిఐ



ప్రజాశక్తి -పుంగనూరు: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వారి జీవితానికే కాకుండా కుటుంబానికీ రక్షణ కల్పిస్తుందని పుంగనూరు అర్బన్ సీఐ సుబ్బరాయుడు అన్నారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఆయన శనివారం విలేకరులతో మాట్లతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ స్వీయ రక్షణకు ధరించాలన్నారు. హెల్మెట్ వాడటం వల్ల తలకు తీవ్ర గాయాలు కాకుండా రక్షణ లభిస్తుందని, ప్రమాదాల్లో ప్రాణాపాయం తగ్గుతుందన్నారు. మెదడుకు, ముఖానికి గాయాలు కాకుండా కాపాడుతుందన్నారు. దీర్ఘకాలిక శారీరక, మానసిక సమస్యలను నివారిస్తుందన్నారు. ఇది ప్రాణాలు కాపాడే రక్షణ కవచమని, చట్టపరమైన బాధ్యత అని గుర్తించాలన్నారు. ద్విచక్ర వాహన దారులు అందరు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని పేర్కొన్నారు.

కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ

ప్రజాశక్తి -కార్వేటినగరం: గ్రామ పంచాయతీ సొంత ఆదాయ వనరులపై పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు మండల స్థాయిలో శనివారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ టి చంద్ర మౌళి, డిప్యూటీ ఎంపిడిఓ బివి మధుసూదన్, ,డిప్యూటీ ఎంపిడిఓ సౌజన్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందాలంటే సొంత వనరులను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు.

అపరిశుభ్ర మరుగుదొడ్ల పరిశీలన

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల లో అపరిశుభ్రంగా వున్న మరుగుదొడ్లను టిడిపి నాయకులు శనివారం పరిశీలించారు. గత ప్రభుత్వంలో నూతన మరుగుదొడ్లు మంజూరు చేసిన వాటిని పూర్తి చేయకపోవడంతో పాఠశాల విద్యార్థులు మరుగుదొడ్ల విషయంలో చాలా ఇబ్బంది పడుతున్నారని శనివారం కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన బైరెడ్డి సాయి ప్రతాప్ గౌడ్ పాఠశాల మరుగుదొడ్లను శనివారం పరిశీలించి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో చర్చించి పరిస్థితిని తెలుసుకున్నారు. టిడిపి యువ నాయకుడు మరమ్మతులు చేయడానికి ముందుకు రావడం చాలా సంతోషదాయకమని ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాల ప్రధాన ద్వారం లేకపోవడంతో పరిశీలించి అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యువనాయకుడు సాయి ప్రతాప్, ఉపాధ్యాయులు , ఎంఈఓ 2 సుబ్రమణ్యం, ప్రధానోపాధ్యాయురాలు దేశమ్మ , కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరం

200 మందికి చికిత్స

ప్రజాశక్తి - వెదురు కుప్పం: వెదురుకుప్పం మండలం పచ్చికా పలంలోని శ్రీ లక్ష్మీ గ్రూప్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నా గౌరీ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం స్థానికులు సద్వినియోగం చేసుకున్నారని లక్ష్మీ గ్రూప్స్ అధినేత ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మి గ్రూప్స్ అధినేత ప్రసాద్ శనివారం మాట్లాడుతూ నేను వ్యాపారం రంగంలో వచ్చిన కొంత ఆదాయంతో పేద ప్రజలకు సేవ చేయాలనే సేవా దృక్పథంతో మొదటిసారి వెదురు కుప్పం మండలం ఆళ్లమడుగు వినాయక స్వామి గుడి వద్ద మొదటి మెడికల్ క్యాంపు నిర్వహించామని ఈ మొదటి మెడికల్ క్యాంపులో సుమారు 200 మంది దాకా రోగులు వచ్చి వివిధ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. వారికి మందులు ఉచితంగా అందించారని తెలిపారు. ప్రతి నెలకు ఒకసారి అన్నా గౌరీ హాస్పిటల్ ద్వారా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తానని తెలిపారు. ఓ మహిళకు నడవడానికి ఇబ్బంది పడుతుంటే ఆమెకు పరీక్ష చేయగా ఆమెకు మోకాళ్ల చికిత్సకు సుమారు లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని తెలపడంతో ఆమెకు చికిత్స అయ్యే ఖర్చు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని లక్ష్మీ గ్రూప్స్ అధినేత ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్న గౌరీ హాస్పిటల్ సిబ్బంది అనిత, వివేక్, కార్తీక్, శ్రీ లక్ష్మీ గ్రూప్స్ టీం శివ, చింటూ, సోము, ధనరాజ్, చందు పాల్గొన్నారు.

రాష్ట్ర వైజ్ఞానిక పోటీలకు నంజంపేట విద్యార్థులు



ప్రజాశక్తి-సోమల: మండల, జిల్లా స్థాయిలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో ఉత్తమ ప్రతిభ చూపిన సోమల మండలం నంజంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర వైజ్ఞానిక పోటీలకు ఎంపిక య్యారు. మూడు విభాగాలలో ప్రయో గాలు ప్రదర్శించగా ఒక ప్రయోగం ఎంపిక కావడంతో రాష్ట్రస్థాయి ప్రదర్శనకు విద్యార్థులు ఎంపిక య్యారని ప్రధానోపాధ్యాయులు కుసుమాంబ తెలిపారు. ఎలక్ట్రిసిటీ ఫ్రం ఫ్లడ్ వాటర్- స్మార్ట్ పైప్స్ అనే ప్రయోగాన్ని తమ పాఠశాలకు చెందిన 9వ తరగతి క్లాస్ చదువుతున్న ప్రణీష్, గోవర్ధన్ ప్రదర్శించారని ఉపాధ్యాయులు జ్యోతిర్మయి వీరికి సలహాలు, సూచనలు అందించారని వీరు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంతో పాఠశాలలోని ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

గుట్ట కింద ఊరును పంచాయతీ కేంద్రం చేయాలి

గ్రామ సభలో తీర్మానం

ప్రజాశక్తి -యాదమరి: కినాటంపల్లి గ్రామ పంచాయతీని రెండుగా విభజించేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన అన్ని గ్రామాల ప్రజల అభీష్టం మేరకు గుట్ట కింద ఊరు గ్రామాన్ని గ్రామపంచాయతీ కేంద్రంగా చేయాలని తీర్మానం చేశారు. గుట్ట కింద ఊరు గ్రామ పంచాయతీలో ఎగువ గుట్ట కింద ఊరు, గుట్ట కింద హరిజనవాడ, గుట్టపై హరిజనవాడ, షికారు కాలనీ గ్రామాలను కలిపి గుట్ట కింద ఊరు గ్రామపంచాయతీ గా కొత్తగా ఏర్పాటు చేయాలని గ్రామ సభలో తీర్మానం చేశారు. ఎన్నో ఏళ్లుగా పంచాయతీని రెండుగా విభజన చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తూ వస్తున్నారు.



గ్రామ సభలో ఏకగ్రీవంగా తీర్మానిస్తున్న ప్రజలు

గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ప్రజలు తమ తమ అభిప్రాయాలను తెలియజేశారు. పంచాయతీని రెండుగా విభజించి కినాటం పల్లి గ్రామపంచాయతీ లోని గుట్టకింద ఊరు గ్రామాన్ని పంచాయతీ కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రజలు ఏకగ్రీవంగా తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శి దీప ఈ ప్రతిపాదనను జిల్లా అధికారులకు నివేదించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి దివ్య తెలిపారు. గ్రామ పంచాయతీ సమా వేశంలో గ్రామ సర్పంచ్ డే నియల్, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మండల కేంద్రంలోని ముత్యాలమ్మ ఆలయంలో శనివారం ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి భక్తుల భజన మండలి బృంద సభ్యులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం ప్రతి శనివారం నిర్వహించనున్నట్లు అయ్యప్ప స్వామి భక్తులు తెలిపారు.

సమీక్షా సమావేశం



మాట్లాడుతున్న ఎంపీడీవో పురుషోత్తం

ప్రజాశక్తి - వెదురుకుప్పం: మండ లంలోని ఎ ం వీ డీ ఓ కార్యాలయం లో ఎ ం వీ డీ ఓ పురుషోత్తం ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం శనివారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంపిడీఓ మా ట్లా డుతూ పంచాయతీల సొంత ఆదాయ వనరులపై పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. కురివికుప్పం గ్రామ పంచాయతీ లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీఓ పురుషోత్తం సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఇవో నాగమణి, మండల అధికారులు, మండల కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

ప్రజాశక్తి-పూతలపట్టు: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటిస్తే ఆరోగ్యంగా వుండొచ్చని పి కొత్తకోట ఎస్‌సి బాలుర వసతి గృహం వార్డెన్ జై చంద్రరెడ్డి అన్నారు. పై స్థాయి అధికారుల ఆదేశాల మేరకు వసతి గృహంలో విద్యార్థుల ముస్తాబు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. వసతి గృహంలోని విద్యార్థులు నూతన వస్త్రాలు ధరించి ముస్తాబయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారని ఆయన వివరించారు.



విద్యార్థుల బహుమతులు అందించిన సత్యసాయి ట్రస్ట్ సభ్యులు

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి- యాదమరి: చిత్తూరు పట్టణ సత్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యం లో కె గొల్లపల్లె హై స్కూలు విద్యార్థులకు సాయి బాబా వంద సంవత్సరాల జయంతి పురస్కరించుకుని 'కర్తవ్యమే దైవం' అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు. ఇందులో విజేతలకు బహుమతులు విశ్రాంత ఉపాధ్యాయులు జె అమరనాథరెడ్డి హెచ్‌ఎం లలిత అందించారు. వ్యాస రచన పోటీలు సోషియల్ టీచర్స్ మదన్ మోహన్ రెడ్డి, చిన్నదొరై నిర్వహించారు. ఇలాంటి కార్యక్రమం ద్వారా ఆధ్యాత్మిక భావన, శాంతి, ప్రశాంతత కలిగే అవకాశం వుంటుందన్నారు. సీనియర్ గణిత ఉపాధ్యాయులు కనకాచారి, ఇన్‌చార్జి భాస్కర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, సుల్తాన్ , రంగనాథం, ఆష, కె భారతి, రమాదేవి పేర్కొన్నారు.

మునగ పౌడర్ తయారీపై అవగాహన


ప్రజాశక్తి -తవణంపల్లి: మండలంలోని వెలుగు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో మునగ పౌడర్ తయారీ యూనిట్‌పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మునగ సాగు ద్వారా రైతులకు కలిగే లాభాలు, విలువ జోడింపు (వాల్యూ అడిషన్) ద్వారా ఆదాయం పెంపుదలపై విస్తృతంగా వివరించారు. ఏడీ హార్టికల్చర్ కోటేశ్వరరావు, ఏఐ కంపెనీ (బొల్లారం, హైదరాబాద్) ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు ఏపీఎం రమణ, డీఆర్‌డీ సూపరింటెండెంట్ హాజరై తమ అనుభవాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వెలుగు పీడీ శ్రీదేవి, ఐదు మండలాల ఎఫ్‌పీఓ కార్యవర్గ సభ్యులు, ఏపీఎంలు పాల్గొన్నారు.

ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: ఉపాధి హామీ పనులను పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోగిలేరు సర్పంచ్ పులగంటి రమేష్ బాబు అన్నారు. శనివారం కోగిలేరు గ్రామపంచాయతీ పరిధిలోని బసవరాజు కండ్రిగ గ్రామ సమీపంలో ఉపాధి హామీ పనులను సర్పంచ్ పరిశీలించారు. ఈ సందర్భంగా సప్లై చానల్ పనులను పరిశీలించిన అనంతరం ఉపాధి హామీ వేతనదారులకు చేసిన పనులకు సంబంధించిన బిల్లులు సకాలంలో వారి ఖాతాల్లో పడేలా చొరవ చూపాలని, పనులు కావాలనే వారికి మరిన్ని పనులు కల్పించేలా మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి ఉపాధి హామీ పనులు కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ భార్గవికి సూచించారు.

పరిమళించిన మానవత్వం!

ప్రజాశక్తి -కార్వేటినగరం: మేజర్ పంచాయతీ కార్వేటినగరం ఆర్కేఎస్సార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఓ విద్యార్థి సైకిల్‌పై పాఠశాల అనంతరం ఇంటికి బయలు దేరాడు. ఈ క్రమంలో ఆకస్మికంగా విద్యార్థి కాలు సైకిల్ రిమ్ములో చిక్కుకోవడంతో క్రీడా మైదానంలో కింద పడిపోయాడు. అదే సమయంలో సిబ్బందితో గస్తీకి వెళ్లిన ఎస్ఐ తేజశ్విని విద్యార్థిని సైకిల్ కింద పడి పోవడం గుర్తించి వెంటనే అక్కడికి చేరుకుని బాలుడిని ఓదార్చి, మెకానిక్‌ను పిలిపించి సైకిల్ రిమ్‌లో ఇరుక్కుపోయిన కాలును బయటకు తీయించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. దీంతో అక్కడికి చేరుకున్న అధ్యాపకులు, స్థానికులు కొనియాడుతూ ఆమెను అభినందించారు.



ఇండియన్ బ్యాంక్ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ నూతన బ్యాంకు భవనం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా వేద పండితుల సాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఇండియన్ బ్యాంక్ ఫీల్డ్ జనరల్ మేనేజర్ రిబ్బన్ కట్ చేసి నూతన భవనాన్ని ప్రారంభించారు. డిప్యూటీ జోనల్ మేనేజర్ ఇందిరా, బైరెడ్డిపల్లి బ్రాంచ్ మేనేజర్ ప్రిన్స్ కుమార్ రజాక్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డీఎం) హరీష్, జోనల్ కార్యాలయ సిబ్బంది, వివిధ బ్రాంచ్ మేనేజర్లు, బ్యాంక్ కస్టమర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫీల్డ్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ ఇండియన్ బ్యాంక్ తిరుపతి జోన్ పరిధిలో ఏడు జిల్లాల్లో 87 బ్రాంచ్‌లు ఉన్నాయని తెలిపారు. బైరెడ్డిపల్లి బ్రాంచ్ గత 52 సంవత్స రాలుగా గ్రామీణ ప్రజలకు విశ్వసనీయమైన సేవలు అందిస్తూ ముందంజలో నిలుస్తోందని ప్రశంసించారు. ప్రస్తుతం ఈ బ్రాంచ్‌లో రూ.63 కోట్ల డిపాజిట్లు, రూ.165 కోట్ల రుణాలు ఉండగా, మొత్తం రూ.225 కోట్ల వ్యాపారం కొనసాగుతోందని వెల్లడించారు. బ్రాంచ్ మేనేజర్ ప్రిన్స్ కుమార్ రజాక్, ఏబీఎస్ కృష్ణారెడ్డి మాట్లా డుతూ కస్టమర్ల అవ సరాలకు అను గుణంగా వివిధ రకాల డిపాజిట్ పథకాలు, గృహ రుణాలు, వాహన రుణాలు, వ్యాపార రుణాలు, స్వయం సహాయక సంఘాల రుణాలు, బంగారు రుణాలు అంది స్తున్నట్లు తెలిపారు. 1989 నుంచే ఎస్‌హెచ్‌జి రుణాల విషయంలో ఇండియన్ బ్యాంక్ మార్గదర్శక పాత్ర పోషిస్తోందని గుర్తు చేశారు. కస్టమర్లకు మరింత సౌకర్య వంతమైన సేవలు అందించాలనే ఉద్దేశంతో విశాలమైన నూతన ప్రాంగణంలో ఈ బ్రాంచ్‌ను ఏర్పాటు చేశామని, ఆధునిక వసతులతో పాటు లాకర్ సౌకర్యం అందుబాటులో వుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం ముగింపులో ముఖ్య అతిథులు, కస్టమర్లు, ప్రజాప్రతినిధులు, ప్రెస్ మిత్రులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న బ్యాంకు అధికారి

ప్లాస్టిక్ సంచులు వాడొద్దు: కమిషనర్

ప్రజాశక్తి -పలమనేరు: ప్లాస్టిక్ సంచులు వాడొద్దని మున్సిపల్ కమిషనర్ ఎన్‌వి రమణారెడ్డి పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా పలమనేరు పురపాలక సంఘ కార్యాలయం నుండి శనివారం అవగాహన ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎన్‌వి రమణా రెడ్డి మాట్లాడుతూ యువత, పట్టణ ప్రజలు అందరూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారణకై విధిగా తమ వంతు కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ సంచులకు బదులు నూలు సంచులు వాడాలని సూచించారు. అనం తరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. మున్సిపల్ కార్యా లయంలోని బాపూజీ పార్కులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ ఎస్‌ఎం ఖాదర్ మొహిద్దీన్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పి ఇందిర, మెప్మా సిఎంఎం వి బాబా, కౌన్సిలర్ కిరణ్‌కుమార్, పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, నాగమణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సిరిపురం సీతారామయ్య పాల్గొన్నారు.

యాదమరి: కె గొల్లపల్లె హైస్కూల్ ప్లస్‌లో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్రను నిర్వహించారు. హెచ్‌ఎం ఏపీ లలిత ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులు కలసి ఘన, ద్రవ వ్యర్థ పదార్థాలను ఎరువులుగా మార్చి భూమి సాంద్రత పెంచడానికి ఉపయోగించడం ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు, వ్యాయామ టీచర్ ఆష, రమాదేవి, చిట్టిబాబు, ఇన్‌చార్జి జె భాస్కర్ రెడ్డి, కనకాచారి, మదన్ మోహన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మధుసూధన్, కె భారతి, మహేష్, సుధాకర్, షణ్ముగం, చిన్నదొరై, మంజుల, మంజులత, రంగనాధం, రాజా, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని ఎంపీడీవో చంద్రమౌళి అన్నారు. స్వచ్ఛఆంధ్ర.. స్వర్ణాంధ్రలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో పరిసరాల పరిశుభ్రత నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

తవణంపల్లె: ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్ మండలంలోని తవణంపల్లిలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లి మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, క్లస్టర్ ఇన్‌చార్జులు ఎంఆర్‌సి మోహన్ నాయుడు, ప్రవీణ్, పార్లమెంటరీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సునీల్ చౌదరి, మాజీ మండల అధ్యక్షు లు దిలీప్ నాయుడు, మండల ఎంపీడీవో, పారిశుధ్య కార్మికులు, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విజయపురం (నగరి) :ప్లాస్టిక్ కవర్లు నిషేధిద్దాం.. అని మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం స్వచ్ఛత హిసేవ, సేవ, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ పట్టణ పరిధిలో ర్యాలీ నిర్వహించారు. మేనేజర్ శేఖర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తం, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయశంకర్, పురపాలక సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆర్పీలు, సీవోలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

కుప్పం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్రలో భాగంగా కుప్పం మండలం కంగుంది కొండ పరిసరాలను టీడీపీ శ్రేణులు శుభ్రం చేశారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ప్రతి ఒక్కరు గుర్తించి స్వచ్ఛందంగా వన్ టైం ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఐరాల: శ్రీ వర సిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర నిర్వహించారు. నూతన అన్నదాన భవనంలో ఈవో పెంచల కిషోర్, దేవస్థానం చైర్మన్ మణి నాయుడు , దేవస్థానం సిబ్బందితో ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డీఈవో సాగర్ బాబు పాల్గొన్నారు.

తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితికి

'తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం

ప్రజాశక్తి- పలమనేరు రూరల్ (గంగవరం): ఉపాధ్యాయ దంపతులు పైనేని తులసినాథం నాయుడు, పుష్ప దంపతులు 2012లో పలమనేరు గంగవరం మండలంలో స్థాపించిన తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం లభించింది. ఆ సంస్థ 13 సంవత్సరాలుగా తెలుగు భాషా రక్షణకు నిర్విరామ కృషి చేస్తూ తెలుగు రాష్ట్రాలలో అందరికంటే ఎక్కువ కార్యక్ర మాలు నిర్వహిస్తుండడంతో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో సంస్థ పేరుతో బాటు సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పైనేని తులసినాథం నాయుడు, పుష్ప పేర్లను నమోదు చేసినట్లు రికార్డ్స్ ప్రతినిధి డాక్టర్ నారాయణస్వామి తెలిపారు. వేలాది కార్యక్రమాలు నిర్వహించడం, 50 లక్షల రూపాయల సొంత నిధులతో కళా మందిరం నిర్మించడం, రెండు లక్షలకు పైగా పుస్తకాలను జాతీయ స్థాయిలో విద్యార్థులకు ఉచితంగా పంచిపెట్టడం, నిరంతరాయంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమ తులు పంపిణీ, ఉచిత వేసవి శిక్షణా తరగతుల నిర్వహ ణ, తదితర కార్యక్రమాలు రెండు తెలుగు రాష్ట్రాలలో ఎవరూ చేయని విధంగా వుండడంతో వారి సేవలను గుర్తించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు చేసినట్లు తెలిపారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పైనేని తులసినాథం నాయుడు, పుష్ప దంపతుల పేర్లు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు కావడం పట్ల కవులు, రచయితలు, భాషాభిమానులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఇది పలమనేరుకే గర్వకారణమని కొని యాడారు. ఆదివారం ఆ సంస్థ ప్రతి నిధులు కళా మందిరంలో ధ్రువీకరణ పత్రం అందించ నున్నట్లు తులసినాథం నాయుడు తెలిపారు.



పిజిటి వికాస శిక్షణకు పుంగనూరు ఉపాధ్యాయుడు

ప్రజాశక్తి -పుంగనూరు: దక్షిణ భారతదేశ ఫిజిక్స్ పిజిటి వికాస శిక్షణా శిబిరానికి పుంగనూరు మండలం ఆదర్శ పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఏవి మల్లికార్జున్‌రెడ్డి ఎంపిక య్యారని ఆయన శనివారం తెలిపారు. ఈ వర్క్‌షాప్ ను హైదరాబాదులోని ఐఐటీ క్యాంపస్‌లో నిర్వహిస్తా రన్నారు. భారతదేశానికి చెందిన ప్రసిద్ధ భౌతిక శాస్త్రవేత్త, విద్యావేత్త, కాన్సెప్ట్ ఆఫ్ ఫిజిక్స్ పుస్తక రచయిత, పద్మశ్రీ, పద్మభూషణ్ పురస్కారాల గ్రహీత ప్రొఫెసర్ హెచ్‌సి వర్మ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. 2026 జనవరి 2 నుండి జనవరి 5 వరకు వుంటుందని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాల నుండి 40 మంది మాత్రమే ఎంపికయ్యారని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ నుండి ఎంపికైన ఎనమిది మంది లో తాను సభ్యుడు అయినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఇందులో విస్తృత చర్చలు, భావనల పరిపుష్టి, తరగతుల్లో ఉపయోగించాల్సిన ప్రదర్శన ప్రయోగాలు, భావనలను నిజంగా అనుభ వించడానికి సహాయ పడే ప్రయోగాలు, ప్రయో గాల రూపకల్పనలో మొబైల్ ఫోన్ వినియోగం, కృత్రిమ మేధస్సు (ఎఐ) వినియోగం, ప్రయోజ నాలు, ప్రమాదాలపై చర్చిస్తారని తెలిపారు. హైదరా బాదులోని ఐఐటీలో ప్రయోగశాలల సందర్శన, పరిశోధకు లతో పరస్పర చర్చ, ప్రశ్న, సమాధాన సమావేశాల్లో పాల్గొనేవారు తమ ఉత్తమ ఆచరణలను ప్రదర్శించేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావడం వంటివి ఉంటాయని ఆయన తెలిపారు.



శిక్షణకు ఎంపికైన మల్లికార్జునరెడ్డి

అనుకూలంగా ఉన్నవారికే ఉలవలా?

- నాడు నేడు పనులు ఎందుకు ఆగాయి?
- అర్ధాంతరంగా 717 గృహాల నిర్మాణం ఎందుకు?
- మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల ధ్వజం

ప్రజాశక్తి -పుంగనూరు: 'అధికారులకు అనుకూలంగా ఉన్నవారికి మాత్రమే వ్యవసాయ శాఖ ద్వారా రాయితీతో ఉలవలు అందించటం ఏమిటి?' అని ఎంపీటీసీ నాగభూషణ్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారిపై ధ్వజ మెత్తారు. పుంగనూరు మండలం సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు అందిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని మండలంలో అందరికీ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఆరడుగుంట ఎంపీటీసీ నంజుడప్ప మాట్లాడుతూ కీలకరిలో ఉన్న పాఠశాల భవనం పెచ్చులూడుతోందని గతంలో చాలాసార్లు ఈ విషయం సమావేశం దృష్టికి తెచ్చానని అయితే అధికారులు మాత్రం సమస్యను ఎందుకు పరిష్కరించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మండలంలో నాడు నేడు పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయని వాటి పరిస్థితి ఏమిటి?' అని ఎంపీటీసీ నాగభూషణ్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. దీనిపై ఎంపీడీవో అప్పోజీ మాట్లా డుతూ పాఠశాల సమస్యలపై ఉన్నతా ధికారులకు నివేదిక తయారు చేసి పంపుతామని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గృహ నిర్మాణ శాఖలో 717 ఇళ్లు వివిధ దశల్లో ఆగిపోయాయని హౌసింగ్ ఏఈ జావిద్ అలీ తెలిపారు. దీనిపై ఎంపీడీవో మాట్లా డుతూ మండలంలో వివిధ నిర్మాణ దశలో ఉన్న గృహాలు ఏప్రిల్ 4వ తేదీ లోపు పనులు పూర్తి చేయాలన్నారు. అంతే కాకుండా ఈ లబ్ధిదారులకు ఎప్పటికీ నూతనంగా గృహంపై రుణాలు రావన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని పనులు వేగవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు ఈశ్వరమ్మ, ఏఎంసీ చైర్మన్ సమీపతి యాదవ్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



క్రైం న్యూస్



పోలీసులకు పట్టుబడ్డ కోడిపందెం రాయుళ్లు

డిఎస్‌పి ఆదేశాలతో అడవుల్లో గాలింపు

కోడిపందెం రాయుళ్లపై మెరుపు దాడులు

-ఏడుగురు అరెస్టు- 30 మందికిపైగా పరారీ

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల పరిధి లోని నెల్లిపట్ల గ్రామం సమీప అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్నారని అందిన మందస్తు సమాచారంతో డీఎస్పీ ఆదేశాల ప్రకారం పోలీసులు శనివారం మెరుపు దాడులు నిర్వహించారు. అయితే వారికి కోడిపందెం రాయుళ్ల పట్టుబడ్డారు. సీఐ పరుశురాముడు ఆధ్వర్యంలో బైరెడ్డిపల్లి ఎస్ఐ చందన ప్రియ, పెద్దపంజాని ఎస్ఐ మారప్ప తమ సిబ్బందితో కలిసి అటవీ ప్రాంతంలో విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు. ఈ దాడుల్లో నెల్లిపట్ల గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో అక్రమంగా కోళ్ల పందేలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసులను గమనించిన పలువురు పరారైనప్పటికీ, ఏడుగురిని పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. అరెస్టయిన వారి నుంచి 18 ద్విచక్ర వాహనాలు, మూడు కోళ్లు, 4200 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్ఐ చందన ప్రియ తెలిపారు. ఈ ఘటనలో సుమారు 30 మందికిపైగా పరారైనట్లు పేర్కొన్నారు. అరెస్టయిన వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు. పరారీలో ఉన్న వారిని త్వరలోనే పట్టుకుంటామని ఎస్ఐ పేర్కొన్నారు. మండలంలో పేకాటలు, కోళ్ల పందేలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారికి గుణపాఠం చెప్పేలా చర్యలు ఉంటాయని పోలీసులు పేర్కొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్‌లో నగరి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : ఎస్‌జీఎఫ్ అండర్ 14 జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీల్లో నగరి మండలం నాగరాజకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న జి చరణ్, ఎన్ దీపిక, ఎన్ ఢిల్లికళ్యాణి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎ పద్మనాభ రాజు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను, వారికి శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులు డి గోపిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివితే పదిలో గెలుపు

ప్రజాశక్తి- పెద్దపంజాణి: పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళికతో అధ్యయనం అభ్యసనం ద్వారా పదిలో మంచి ఫలితాలు సాధించాలని ఎంపీడీవో బాలాజీ సూచించారు. శనివారం రాయలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక నైపుణ్య తరగతులను మధ్యాహ్నం ఆయన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ ఆదేశానుసారం అన్ని ఉన్నత పాఠశాలల్లో పదవతరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళికను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు, విద్యార్థి దశలో పదవ తరగతి కీలకం ఉన్నత చదువులకు తొలిమెట్టు అని అలాంటి పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఎంతో శ్రద్ధగా చదివి వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని ఎంపీడీవో బాలాజీ సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో విద్యార్థులు ప్రగతి గురించి చర్చించారు.

శాంతిపురం :మండలములోని కెనమాకులపల్లె జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు , ఉపాధ్యాయులతో ఎంపిడివో ఏపీఆర్ కుమార్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనమాకులపల్లె ఉన్నత పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులు షైనింగ్ కేటగిరి కింద , కొంత మంది విద్యార్థులు రైసింగ్ కేటగిరి కింద వున్నారని, ఈ రైసింగ్ కేటగిరి కింద వున్నవారిని వంద రోజుల కార్యచరణ ప్రణాళిక ద్వారా వారిని వృద్ధిలోకి తీసుకురావాలన్నారు.

ప్రతి గ్రామంలో విద్యుత్ వెలుగులు

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ ఎల్ఈడి విద్యుత్ బల్బులను ఏర్పాటు చేసి విద్యుత్ వెలుగులు నింపుతామని టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, నడుమూరు సర్పంచ్ జెకే సంతోష్ పేర్కొన్నారు. సంక్రాంతి కానుకగా ప్రతి గ్రామంలోని విద్యుత్ స్తంభం లోను ఎల్ఈడి బల్బులను ఏర్పాటు చేసి రాత్రిపూట సైతం విద్యుత్ కాంతులను నింపుతామన్నారు. నడుమూరు పంచాయతీకి సంబంధించి ఎల్ఈడి బల్బులను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సునీత, డిజిటల్ అసిస్టెంట్, మాజీ ఎంపిటిసి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పట్టు పరిశ్రమకు మరింత ప్రోత్సాహం

- ఏఎంసీ చైర్మన్ రాజు

ప్రజాశక్తి-కుప్పం: పట్టు పరిశ్రమ అభివృద్ధికి సీఎం చంద్రబాబు ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని రైతులు పట్టు సాగుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కుప్పం ఏఎంసీ చైర్మన్ జిఎం రాజు పేర్కొన్నారు. కుప్పం వ్యవసాయ మార్కెట్ యార్డులో పట్టు పరిశ్రమ శాఖ అధికారులు, మల్బరీ రైతులతో ఆయన సమావేశమయ్యారు. కుప్పం మండలంలో ప్రస్తుతం 601 ఎకరాల్లో రైతులు మల్బరీ సాగు చేస్తున్నారని దీన్ని మరింత పెంచేందుకు సెరి కల్చర్ అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు రాజగోపాల్, కడ అడ్వైజర్ కమిటీ సభ్యుడు రామచంద్ర, ఏడి మోహన్ బాబు,గోపి,అధికారులు రైతులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాం: టిడిపి

ప్రజాశక్తి- రామకుప్పం: రామకుప్పం మేజర్ పంచాయతీలోని తిమ్మసముద్రం కాలనీలో శాశ్వత డ్రైనేజీ సమస్యకు చర్యలు తీసుకోనున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ శనివారం పేర్కొన్నారు. గ్రామంలో ఇటీవల భూగర్భ డ్రైనేజీ నిర్మించారు. దీంతో డ్రైనేజీ నీరు వెళ్లేందుకు వీలు లేక నిల్వ ఉండడంతో గ్రామస్తులు ప్రజాప్రతినిధులు, నాయకులకు సమస్య ను తెలిపారు. వారు డ్రైనేజీ నీరును తరలించేందుకు ఎంపీడీవో లక్ష్మీకాంత్ తో సంప్రదించి శాశ్వత పరిష్కారానికి చర్యలు చూపుతామని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడ అడ్వాయిజర్ రఘు, ఐ టి డి పి అధ్యక్షుడు భాస్కర్, బాలాజీ పాల్గొన్నారు.

అనాథకు అంత్యక్రియలు

ప్రజాశక్తి -కుప్పం: కుప్పం రైల్వే స్టేషన్ సమీ పం లోని మోడల్ కాలనీ డంపింగ్ యార్డ్ వద్ద రెండు రోజుల క్రితం రైలు కింద పడి గుర్తు తెలియ ని వ్యక్తి మృతి చెందా డు. అయితే మృత దేహం కోసం ఎవ రు రాక పోవ డంతో శనివారం రైల్వే పోలీసులు డీకే పల్లి మాజీ సర్పం చ్ మణి డీకే పల్లి శ్మశా న వాటిక లో అనాథ మృత దేహానికి హిందూ సంప్రదా యం ప్రకా రం అంత్యక్రియలు నిర్వహించారు.

పాఠశాల విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దర్శక్ జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న డ్రాయింగ్ పోటీలలో శనివారం పాల్గొని తాను వేసిన డ్రాయింగ్ చూసిన ప్రజాప్రతినిధులు మెచ్చుకుని ధ్రువపత్రాన్ని మెడల్‌ను అందజేసి ప్రశంసించినట్లు ఉపాధ్యాయులు యతీస్వర తెలిపారు.తమ పాఠశాల విద్యార్థి ప్రతిభ చూపి ప్రజాప్రతినిధులు అధికారుల ప్రశంసలు పొందడం ఎంతో గర్వించదగ్గ విషయమని ప్రధానో పాధ్యాయులు హేమ సుధాకర్ అన్నారు.

గుండె పోటుతో వర్క్ ఇన్‌స్పెక్టర్ మృతి

ప్రజాశక్తి- పూతలపట్టు: పూతలపట్టు పంచాయతీరాజ్ శాఖలో వర్క్ ఇన్‌స్పెక్టరుగా పని చేస్తున్న సుబ్రమణ్యం శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. చిత్తూరు నగరంలోని తన నివాసంలో ఉదయం బాత్‌రూంకి వెళ్లి గుండెపోటుతో ఒక్కసారిగా కుప్పకూలాడు. విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆ శాఖ డీఈ ప్రసాద్ నాయుడు తోపాటు మరి కొంతమంది అధికారులు కుటుంబ సభ్యుల సంతాపం తెలిపారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి


ప్రజాశక్తి-తవణంపల్లి: నేడు పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తవణంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలోఅవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కీలకమని, ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారులు డాక్టర్ టి. ప్రియాంక, డాక్టర్ కేశవనారాయణ, డాక్టర్ మోహన్ వేలు, సి.హెచ్.ఓ జ్ఞానశేఖర్, పిహెచ్.ఎన్ జీవకళ పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య పర్యవేక్షకులు డి రాజశేఖర్, ఎన్ గోపి, కే. రెడ్డమ్మ, ఆరోగ్య కార్యకర్తలు సుబ్రమణ్యం రెడ్డి, శ్రీనివాసులు, ఎం.ఎల్.హెచ్ పిలు, ఏ.ఎన్.ఎం లు, ఆశా కార్య కర్తలు, అరగొండ బాల బాలికల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యా యులు, తవణంపల్లి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పెద్దపంజాణి: నేడు 21వ తేదీ నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని అందరూ జయప్రదం చేయాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మురళి తెలిపారు. పెద్దపంజాణి వైద్య కేంద్రం పరిధిలో ఐదేళ్ళ లోపు 3391మంది పిల్లలు వుండగా రాయలపేట ఆరోగ్య కేంద్రం పరిధిలో 2534మంది పిల్లలు ఉన్నారు. వీరందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయడానికి పెద్దపంజాణి ఆరోగ్య కేంద్రం పరిధిలో 40 బూత్ లను, రాయలపేట ఆరోగ్య కేంద్రం పరిధిలో 22 బూత్ లను ఏర్పాటు చేసి పోలియో చుక్కలు వేయడానికి చర్యలు తీసుకున్నామని పెద్దపంజాణి,రాయలపేట వైద్యాధికారులు మురళి, మాధవి తెలిపారు.ఐదేళ్ళ లోపు పిల్లలు తప్పకుండా పోలియో చుక్కలు వేసుకోవాలని వారు సూచించారు.

యాదమరి: నేడు (ఆదివారం) నిర్వహించనున్న పల్స్ పోలియోను విజయవంతం చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ పేర్కొన్నారు. సంత గేటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా, అంగన్‌వాడీ, ఏఎన్‌ఎంల తో శనివారం సమావేశం నిర్వహించారు. పల్స్ పోలియోపై శిక్షణ ఇచ్చారు. అనంతరం ర్యాలీ, మానవ హారం, పల్స్ పోలియో ప్రతిజ్ఞ డాక్టర్ అనిల్ కుమార్ నాయక్, శ్రీనివాస్ మూర్తి, కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్స్ లక్ష్మీపతి, సెల్వరాణి, సురేంద్ర, అంగన్‌వాడీ సూపర్ వైజర్ భావాని, ఎంఎల్‌హెచ్‌పి లు భాను ప్రియ, విష్ణు ప్రియా, సౌందర్య, సుష్మిత, దిలీషాద్, దివ్య , ఏఎన్‌ఎం లు, ప్రభావతి, స్టాఫ్ నర్సు, శైలశ్రీ, ఫార్మసిస్ట్, పీతంబారి,ల్యాబ్ టెక్నీషియన్ ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి- గంగాధరనెల్లూరు: యువజన సర్వీసుల శాఖ నిఘమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక జీడి నెల్లూరు జడ్పీ హైస్కూల్ నందు మత్తు పదార్థాలు, చరవాణి వినియోగం మానసిక ఆరోగ్యంపై విద్యార్థు లకు అవగాహన కార్యక్రమం నిఘమా ఫౌండేషన్ కోఆర్డినేటర్ హరీష్ అధ్యర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ చిరంజీవి చరవాణి వ్యసనం వల్ల వచ్చే దుష్ఫలితాలు, అనారోగ్యం గురించి వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ గురు ప్రకాష్ మానసిక ఆరోగ్యం పై అవగాహన ఆరోగ్య సూత్రాలు గురించి తెలియజేశారు. మహిళ పోలీస్ రత్నమ్మ మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ఫలితాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం దేవరాజులు రెడ్డి, గోవింద్ రెడ్డి ఇతర ఉపాధ్యాయులు, నిఘమా ప్రతినిధులు సాయి ధనుష్, గిరీష్ పాల్గొన్నారు.



జాతీయస్థాయిలో పీవీకేఎన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బి.ఎస్‌సి రసాయన శాస్త్ర విభాగానికి చెందిన భానుప్రకాశ్, సతీష్, వశీయుల్లా అను ముగ్గురు విద్యార్థులు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం, నెల్లూరు ఆధ్వర్యంలో పి.ఎం ఉషా కింద నిర్వహించిన "డ్రోన్ టెక్నాలజీ" పై ఐదు రోజుల జాతీయ కార్యశాలలో పాల్గొన్నారు. ఈ కార్యశాల ద్వారా డ్రోన్ టెక్నాలజీకి సంబంధించిన మౌలిక అంశాలు, భద్రతా నిబంధనలు, వివిధ రంగాలలో డ్రోన్‌ల వినియోగంపై సిద్ధాంత, ప్రాయోగిక శిక్షణ అందించారు. రెసిడెన్షియల్ విధానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిపుణులతో పరస్పర చర్చలు జరిపి, ప్రాక్టికల్ సెషన్లలో చురుకుగా పాల్గొన్నారు. ఈ తరహా ఆధునిక సాంకేతికత ఆధారిత శిక్షణ కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా వారి నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలు మరింత మెరుగుపడ తాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టరు జీవన జ్యోతి తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డా క్టరు నాగేంద్ర, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టరు భానుప్రకాశ్ అధ్యాపకులు రమేశ్, శ్రీవిద్య, గణేష్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

డివిజన్ త్రోబాల్‌లో రన్నర్‌గా ఉపాధ్యాయురాలు



ప్రజాశక్తి-తవణంపల్లి: మండలంలోని మహిళా ఉపాధ్యాయులు డివిజన్ స్థాయి త్రోబాల్ పోటీల్లో రన్నర్‌గా నిలిచి మండలానికి గర్వకారణంగా నిలిచారు. ఈ నెల 15వ తేదీ (సోమవారం) నిర్వహించిన డివిజన్ స్థాయి త్రోబాల్ పోటీల్లో తవణంపల్లి మండల జట్టు ఉత్తమ ప్రతిభ కనబరిచిందని మండల విద్యాశాఖ అధికారి హేమలత తెలిపారు. ఈ పోటీల్లో మొదట పెనుమూరు మండల జట్టుతో తలపడిన తవణంపల్లి జట్టు విజయం సాధించింది. అనంతరం చిత్తూరు జట్టుతో సెమీ ఫైనల్‌లోనూ గెలిచి ఫైనల్‌కు అర్హత సాధించింది. ఫైనల్‌లో పూతలపట్టు మండల జట్టుతో పోటీ పడి ఉత్కంఠభరితమైన మ్యాచ్ అనంతరం రన్నర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా డివిజన్ స్థాయిలో రన్నర్‌గా నిలిచిన తవణంపల్లి మండల మహిళా ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారి హేమలత హృదయపూర్వకంగా అభినందించారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు జట్టు భావన, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

వేణుగోపాలస్వామి హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి -కార్వేటినగరం: మేజర్ పంచాయతీ కార్వేటినగరంలో వెలసి ఉన్న రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయ హుండీ ద్వారా ఆదాయం రూ.1లక్ష 32 వేల 386 రూపాయలు వచ్చినట్లు టీటీడీ ఆలయ అధికారి సురేస్ కుమార్ తెలిపారు. శనివారం ఆలయ ఆవరణలో హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి మాట్లాడుతూ స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులు హుండీ ద్వారా సమర్పించిన కానుకలను లెకించడం జరిగిందన్నారు. వచ్చిన ఆధాయాన్ని టీటీడీ ఖాతాలో జమ చేస్తామని పేర్కొన్నారు. మండల పరిదిలోని ఆశత్తూరు గ్రామంలో వెలసి ఉన్న



శ్రీవరదవెంకటేశ్వరస్వామి ఆలయంలో కూడా శనివారం హుండీ లెక్కింపు జరిగిందని అందులో రూ.4472 అదాయం వచ్చి నట్లు వెల్లడిం చారు. స్వామి వారిని దర్శిం చుకున్న భకు లు కానుకలను హుండీ ద్వారానే సమర్పిం చాలని సూచిం చారు. ఈ కార్య క్రమంలో టీటీడీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

జగన్ జన్మదినాన్ని విజయవంతం చేయండి: వైసిపి

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల బస్టాండ్ కూడలిలో ఆదివారం ఉదయం 10 గంటలకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను అత్యంత వేడుకగా నిర్వహించాలని సోమల మండల వైసిపి అధ్యక్షులు గంగాధర్ కోరారు. మండలంలోని అన్ని పంచాయతీల పరిధిలో కార్యకర్తలు, నాయకులు జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి అమాస కుసుమ మోహన్, వైస్ ఎంపీపీ ప్రభాకర్, ఎంపిటిసిలు నాగభూషణం రెడ్డి మహమ్మద్ జిన్నా, సర్పంచ్ వెంకట రమణ మాజీ సర్పంచి శ్రీరాములు వైస్ సర్పంచ్ ముబారక్, పుష్పావతి పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు సూక్ష్మ రుణాలు..

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: పివికేన్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి. జీవనజ్యోతి అధ్యక్షతన సూక్ష్మ రుణాలపై శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో కళాశాల విద్యార్థులకు వివరించారు. ఆమె మాట్లాడుతూ సూక్ష్మ రుణాల ముఖ్య ఉద్దేశం చిన్న వ్యాపారులు ఉత్పాదక కార్యకలాపాలు పెంచుకోవడానికి తోడ్పాటు ఇవ్వడం , ప్రోత్సహించడం అనే దానిపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథి మెప్మా అధికారి జి రవి మాట్లాడుతూ సూక్ష్మ రుణాలు ఆర్థిక సహాయం వివిధ బ్యాంకింగ్ రంగాల నుంచి నేటి యువతకు ఏ విధంగా రుణాలు పొందవచ్చునో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వివిధ రకాల పథకాల ద్వారా ఏ విధంగా రుణాలు పొంద వచ్చునో తెలిపారు. కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి రాజేష్ కుమార్ మాట్లాడుతూ సాంప్రదాయ బ్యాంకుల ద్వారా పేద తక్కువ ఆదాయ వర్గాల వారికి చిన్న మొత్తాలలో రుణాలు పొందవచ్చని వంటి ఆర్థిక సేవలు ఎలా అందించాలో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్స్ నాగేంద్ర, కళాశాల పరీక్షల విభాగం అధికారి డాక్టర్ ఎస్ శరవణ, విద్యార్థులు పాల్గొన్నారు.

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్: 104 ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం జిల్లా 104 యూనియన్ నాయకులు డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో సూపరిండెంట్ ను కలిసి వినతి పత్రం అందించారు. 104 సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులను భవ్య హెల్త్ కేర్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ గత కొంతకాలంగా వేధింపులకు గురి చేస్తూ ఇబ్బంది పెడుతున్నట్లు తెలిపారు. ఉద్యోగుల జీతాల్లో సైతం కోతలు విధిస్తున్నారని ఉద్యోగుల పట్ల వేధింపులు మానుకోవడంతో పాటు జీతాల పెంపు ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరారు. 104 వాహనాలను ప్రభుత్వమే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

హెల్మెట్‌తో ప్రాణరక్షణ

ప్రజాశక్తి -కార్వేటినగరం: 'హెల్మెట్ వాడండి.. విలువైన ప్రాణాలను రక్షించించుకోండి..' అని ఎస్ఐ తేజశ్వని అన్నారు. శనివారం పోలీస్ స్టేషన్ నుంచి వేణుగోఎాలస్వామి ఆర్చి వరకు సీఐ హనుమంతప్ప ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ద్విచక్రవాహదారుడు వాహనాన్ని నడిపేటప్పుడు హెల్మెట్ విధిగా ధరించి విలువైన ప్రాణాలను రక్షించుకుని తమ కుంటుంబానికి అండగా ఉండాలని సూచించారు. వాహనానికి సంబంధించిన రికార్డులను, లైసెన్సును సక్రంగా ఉంచుకోవాలని, 18 సంవత్సరాల లోపు పిల్లలు వాహనాలు నడిపితే వాహన యజమానిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా కార్వేటినగరం మండలంలోని పెట్రోలు బంకుల వద్ద ద్విచక్రవాహదారులు హెల్మెట్ ధరించిన వారికి మాత్రమే పెట్రోల్ పట్టాలని యజమానులను ఆదేశించారు. 'నో హెల్మెట్.. నో పెట్రోల్' నినాదానికి సంబంధింన బోర్డులను పెట్రోల్ బంకుల వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు.

కుప్పం: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ లేకుంటే చర్యలు తప్పవని కుప్పం ఎస్సై బాబు పేర్కొన్నారు. కుప్పం పట్టణంలో హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి శనివారం అవగాహన నిర్వహించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, మరోమారు హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే ఫైన్ వేయడంతో పాటు లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. వాహనాలు నడిపేవారు తమ కుటుంబ సభ్యులను గుర్తుపెట్టుకోవాలని, అజాగ్రత్తగా వాహనాలను నడిపించి ప్రమాదాలను బారిన పడితే కుటుంబాల్లో కన్నీళ్లు మిగిల్చిన వారవుతారని హెచ్చరించారు.

ఏఐపై శిక్షణ

ప్రజాశక్తి -శాంతిపురం: మండల పరిధిలోని పరమహంస యోగానంద విద్యాలయంలో ఏఐపై సిబియస్ఇ శిక్షణ శనివారం నిర్వహించారు. ఉపాధ్యాయులు తమ పాఠ్యాం శాలను బోధించేటప్పుడు ఏఐ ఉపయోగించి కఠినమైన అంశాలను ఎంతో తేలికగా అర్థమయ్యే రీతిలో ఎలా బోధించాలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యా యులందరికీ చక్కగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని సందీప్ ప్రిన్సిపాల్ థింక్ ఇన్ఫినిటి స్కూల్ ,తిరుపతి మంజుల తంగవేల్ సీనియర్ ప్రోగ్రాం ఎడ్యుకేటర్, రెయిన్బో స్కూల్, నెల్లూరు ఎంతో చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యాలయ ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ ప్రాముఖ్యతను, ఉపయోగాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాణి స్కూల్ వీకోట , హాకింగ్ స్కూల్ కుప్పం , పరమహంస స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉద్యోగి మృతి

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న మనోహర్ బాబు (44) శనివారం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. గత కొద్దిరోజులు అనారోగ్యంతో బాధపడుతున్న మనోహర్ బాబు శనివారం ఉదయం తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా, విషయం తెలుసుకున్న మండలోని అధికారులు ఏవో లోకేష్, డిప్యూటీ ఎంపీడీవోలు మురుగేష్, శివయ్య, వీరితోపాటు మండలంలోని పలువురు అధికారులు మనోహర్ బాబు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి- పలమనేరు: ఆరోగ్యం కోల్పోతే సర్వస్వం కోల్పోయినట్టేనని ఆరోగ్యమే మహాభాగ్యం అనే విషయాన్ని విద్యార్థులు గుర్తించుకోవాలని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి సతీమణి రేణుక రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకులం పాఠశాలలో ప్రారంభించిన ముస్తాబు ప్రభుత్వ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా శనివారం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లీలారాణి, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి, సిబ్బందితో పాటు సామాజిక వేత శ్రీపురం సీతారామయ్య, ప్రముఖ వ్యాపారి వై నరేంద్ర పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యవస్థాపకులుగా ఎదగాలి

ప్రజాశక్తి -విజయపురం (నగరి): విద్యార్థులు వ్యవస్థాపకులుగా ఎదగాలని నగరి మండలం నెత్తం కండ్రిగ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాశంకర్ అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని పాఠశాలలో ఆయన నిర్వహించారు. పర్యావరణ రంగాలలో స్వయం ఉపాధి, వ్యవస్థాపక అవకాశాల గురించి విద్యార్థులకు వివరించారు. పర్యావరణంలోని సహజ వనరులను సక్రమంగా వినియోగించుకుని ప్రతి ఇంటి నుండి ఒక వ్యవస్థాపకుడు తయారు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు రామరాజు, విఎల్ బాబు, పద్మజ, నాదముని, కే బాబు, అనిత, మురళి, శైలజ, ముని కుమార్ పాల్గొన్నారు.